# తొలి వెలుగు

గురువారం, 25 నవంబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## పిచ్చి పీక్స్‌లో..అంటే ఇదే!



ముంబై,తొలివెలుగు:బుల్లితెరపై బిగ్‌బాస్‌షో సంచలనంగా మారింది. ఒక్క భాష లోనే కాదు దాదాపుగా అన్ని భాషలలోనూ ఈ షో మంచి రేటింగ్స్‌తో కొనసాగుతోంది.అయితే తాజాగా బిగ్ బాస్ 15కు సంబంధించి కొత్త ప్రోమోను నిర్వాహకులు రిలీజ్ చేశారు.ఈ ప్రోమోలో ఎలిమినేట్ అయిన అభ్యర్థులను శవపేటికలో బయటకు తీసుకువెళతారట.దీనితో బిగ్ బాస్ నిర్వాహకులపై నెటిజన్లు భగ్గుమంటున్నారు.మరణం అనేది జోక్ కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రేషన్ ఫ్రీ.. మార్చ్ దాకా!



ఢిల్లీ,తొలివెలుగు:మోడీసర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని పేదలకు ఉచితంగా అందిస్తున్న5 కిలోల ఉచిత రేషన్ పంపిణీని వచ్చేఏడాది మార్చివరకు పొడిగిస్తున్నట్టు ప్రకటిం చింది. ఈ మేరకు కేంద్ర కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుంది. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా ఉండేందుకు ఉచిత రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తోంది కేంద్రం.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఇకనైనా నమ్మండి!




ఢిల్లీ, తొలివెలుగు:

**రద్దు.. బిల్లుకు ఓకే**
**కేబినెట్ కీలక నిర్ణయం**
**3 సాగుచట్టాలు ఇక లేవు**



వ్యవసాయ చట్టాల రద్దుపై రైతుల్లో నమ్మకాన్ని కలిగేలా చేస్తోంది కేంద్రం.అపోహలు తొలగిపోయేలా అడుగులు వేస్తోంది.ఢిల్లీలో జరిగిన కేంద్ర కేబినెట్ భేటీలో వ్యవసాయ చట్టాల రద్దు బిల్లు-2021కు ఆమోదం తెలిపింది. ఏడాదికి పైగా జరుగుతున్న రైతుల నిరసనలతో వెనక్కి తగ్గిన కేంద్రం.. వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్లు ఈమధ్యే ప్రకటించింది.ప్రధాని మోడీ రైతులకు క్షమాపణలు కూడా చెప్పారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లును

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# కబ్జా.. అదొక ఆర్ట్!

## ఫినిక్స్ భూ ఫిక్సింగ్ పార్ట్-4








**గచ్చిబౌలిలోని ప్రభుత్వ భూమి స్కాం పదివేల కోట్ల పైమాటే.. ఇలాంటి పెద్ద పెద్ద భూ నేరాల్లో ఎవరికి నష్టం జరిగేది లేదని.. ఎవరికి కావాల్సింది వారికిస్తే ఎవరూ పట్టించుకోరనీ.. చాప కింద నీరులా డబ్బులతో ఎర వేస్తూ.. అన్నింటిని మేనేజ్ చేసే పనిలో ఉంటుంది ఓ గ్యాంగ్.**

**చట్టాలే చుట్టాలుగా ఫినిక్స్ మాయ**
**వేరే భూముల తీర్పులే అండగా!**
**టైటిల్ లేకుండానే నిర్మాణాలు షురూ**
**గోల్డ్ స్టోన్ ప్రసాద్ భూములకు..**
**గచ్చిబౌలి భూములకు తేడా లేదా?**
**తనవాడు అనుకుంటే.. అన్నీక్లియర్**

హైదరాబాద్, తొలివెలుగు:

కోట్లు కురిపించే భూములవి.. బంగారు బాతుగుడ్డు లాంటి ల్యాండ్స్.. ఎవరికి అనుకుంటున్నారా? అమ్మినవారికి..నమ్మినవారికి..ఏలినవారి కొమ్ముకాసినవారికి..ఆ భూకబ్జాల స్వర్గమే హైదరాబాద్.కబ్జాచేసినోడు మనోడైతే చాలు..అన్నిలిటిగేషన్లు వాడికే అనుకూలంగా ఉండేలా చూసే బాధ్యతను..ప్రజలు ఎంతో నమ్మకంతో ఎన్నుకున్నవాళ్లే దగ్గ

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఉసురు తప్పదు!

**● కలెక్టరేట్లు ముట్టడిస్తాం..!**



హుజూరాబాద్,తొలివెలుగు : రైతుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని కేసీఆర్‌ను హెచ్చరించారు బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్. రైతులతో పెట్టుకున్నవాళ్లు ఎవరూ బాగుపడలేదని..వారి ఉసురు పోసు కోవద్దని చెప్పారు. ముందుచూపు లేకుండా వ్యవహరించకూడదని కేసీఆర్‌కు సూచించారు.కేంద్ర ప్రభుత్వం సాగు చట్టాలను వెనక్కి తీసుకుని రైతులకు క్షమాపణలు చెప్పి హుందాగా వ్యవహరించింద న్నారు ఈటల.మీరు కూడా ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొన లేదని రైతులకు క్షమాపణ చెప్పి.. కల్లాల్లో ఉన్న ప్రతీగింజ కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.రైతులు తెలివి లేని వారు..చదువు రాదు.. సంఘటితంగాఉండరు అని అనుకుంటు న్నారేమో..సంధర్భం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఇంత రౌడీయిజమా?



హైదరాబాద్,తొలివెలుగు: రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఘటనపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పందించారు.రాష్ట్ర ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలి నామినేషన్ పత్రాలను టీఆర్ఎస్ శ్రేణులు చింపేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ట్విట్టర్ వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి కేసీఆర్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు."నగరం నడిబొడ్డున ప్రజాస్వామ్యం ఖూనీ అయింది.రాష్ట్ర ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలి నామినేషన్ పత్రాలను టీఆర్ఎస్ గూండాలు చించేస్తుంటే చూస్తూ ఉన్న పోలీసులు రక్షకభటులా..? కేసీఆర్‌కు బానిసలా..?ఇక్కడ అమలయ్యేది భారత రాజ్యాంగమా..? కల్వకుంట్ల రాజ్యాంగమా..?"అని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి.

**– కలెక్టరేట్ దగ్గర ఏం జరిగిందంటే..?**

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కు టీఆర్ఎస్ అభ్యర్థులు వచ్చారు. వారికిమద్దతుగా గులాబీశ్రేణులు భారీగా తరలివచ్చారు. అదే సమయంలో స్వతంత్ర అభ్యర్థులపై రెచ్చిపోయారు. తమ నాయకులకు పోటీగా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# పెళ్లయిన 24 గంటల్లోనే..!

**● వరుడి మృతి.. కోమాలో వధువు**



బెంగళూరు, తొలివెలుగు:

పెళ్లయి 24 గంటలు కాలేదు..అంతలోనే వరుడు మృత్యువాత పడ్డాడు.వధువు కోమాలోకి వెళ్లిపోయింది.రెండు కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చిన ఈ ఘటన బెంగళూరు దగ్గర జరిగింది.హైదరాబాద్ శేరిలింగంపల్లికి చెందిన శ్రీనివాస్‌కు చెన్నైకి చెందిన కనిమొళితో తిరుపతిలో వివాహం జరిగింది. కుటుంబ సభ్యులు, బంధువులతో ఎంతో సందడిగా పండుగలా పెళ్లి చేసుకుంది ఈనవజంట.తర్వాత అత్తారింటికి వెళ్తున్న క్రమంలో మృత్యువు వెంటాడింది.బెంగళూరు దగ్గర కారు అదుపు తప్పడంతో ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలతో ఉన్న వధూవరులను ఆసుపత్రికి తరలించగా..శ్రీనివాస్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# రద్దు చేసే దమ్ముందా?



చిత్తూరు,తొలివెలుగు: ఏపీ శాసనసభను వైసీపీ నేతలు కౌరవ సభగా మార్చారన్నారు టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు.మళ్లీ గౌరవ సభగా మార్చి ఆ సభకే వస్తానని చెప్పారు. తిరుపతిలోనివరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆయన జగన్ సర్కార్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# కదంతొక్కిన కాంగ్రెస్



హైదరాబాద్,తొలివెలుగు:ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ తెలంగాణవ్యాప్తంగా నిరసనలు చేపట్టింది.పీసీసీ చీఫ్ రేవంత్ పిలుపుమేరకు హస్తం శ్రేణులు కదంతొక్కాయి.రేవంత్ ఇలాకా కొడంగల్ లో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు కాంగ్రెస్ కార్యకర్తలు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల నుండి వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# సమ్‌థింగ్ ఈజ్ ఫిషీ!

**అక్కడ.. వాళ్ల టాపిక్ అదేనా!**
**బయటపడుతున్ననిజాలు!**
**ఆ ఏడుపుతో ఇబ్బంది ఉండదు..**
**జగన్‌కు కేసీఆర్ భరోసా**
**ఆయన్నునమ్మొద్దు సార్**
**ఏపీ సీఎంకు సన్నిహితుల సూచన**

హైదరాబాద్, తొలివెలుగు:



చాలా గ్యాప్ తర్వాత ఈమధ్యే ఓ ఫంక్షన్ లో తెలుగు రాష్ట్రాల సీఎంలు కలుసుకున్నారు.15 నిమిషాలు ఏకాంతంగా మాట్లాడుకున్నారు.వారిద్దరి మధ్య ఏఏ అంశాలు చర్చకు వచ్చాయా అని రకరకాల విశ్లేషణలు జరుగుతున్నాయి.జగన్, కేసీఆర్‌భేటీ నాటికే ఏపీ అసెంబ్లీలో తన భార్యపై అధికార పార్టీ సభ్యులు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ..మీడియా ముందు బాబు వెక్కి వెక్కి ఏడవడం జరిగాయి.అలాగే కేసీఆర్ కూడా అప్పటికే కేంద్రంపై యుద్ధం ప్రకటించారు.సరిగ్గా ఇలాంటి పరిస్థితుల్లోనే సీఎంల ఏకాంత భేటీకి రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.అటు బాబు ఎపిసోడ్ తో పాటుఇటు కేసీఆర్ యుద్ధం అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లుగా వైసీపీ వర్గాల నుంచి వినిపిస్తున్న మాట. చంద్రబాబు కంట తడి పెట్టడంపై కేసీఆర్ ఆనందాన్ని వ్యక్తం చేసినట్లు వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఆయన ఎంత ఏడ్చినా సానుభూతి రాదు నువ్వేమి ఆందోళన పడకు అని జగన్ కు భరోసా ఇచ్చినట్లు ఏపీ సీఎం సన్నిహిత వర్గాలు అంటున్నాయి. ఇప్పుడిప్పుడే ఈ విషయాలన్నీ బయటకు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# కలెక్టర్ కారు.. 28 చలాన్లు!

కామారెడ్డి,తొలివెలుగు: మొన్నామధ్య హైదరాబాద్ అబిడ్స్ పోలీసులు ఓ యాక్టివా వాహనాన్ని ఆపితే..117 పెండింగ్ చలాన్లు ఉన్నట్లు తేలింది.ఈ క్రమంలో పెండింగ్ చలాన్ల వాహనాలపై దృష్టి పెట్టారు పోలీసులు.ఈ నేపథ్యంలో కామారెడ్డి కలెక్టర్ వాహనం రికార్డ్ క్రియేట్ చేసినట్లు తెలిసింది.ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేయడంలో సామాన్యులే కాదు ప్రభుత్వ అధికారులు కూడా ముందున్నారు. TS 16 EE 3366 నెంబర్ గల కామారెడ్డి కలెక్టర్ వాహనంపై భారీ మొత్తంలో చలాన్లు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# బీసీభవన్ ముట్టడి!

హైదరాబాద్,తొలివెలుగు: హైదరాబాద్ బీసీ భవన్ దగ్గర ఉద్రిక్తత నెలకొంది.బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు ముట్టడికి ప్రయత్నించారు.విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు రుణాలకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అయితే పోలీసులు వారిని అడ్డుకోవడంతో రోడ్డుపైనే నిరసన తెలిపారు ఓబీసీ మోర్చా నాయకులు. బీజేపీ

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# పక్కాప్రభుత్వ హత్యలే..!

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## సీఎంగారూ.. మొత్తం ఇచ్చేయాలి!

విజయవాడ,తొలివెలుగు:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ లేఖ రాశారు. సర్పంచులకు నిధులు,విధులు లేకుండా పంచాయతీల అభివృద్ధిఎలాసాధ్యం అవుతుందని ప్రశ్నించారు రామకృష్ణ.కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 14,15 ఆర్థిక సంఘాల నిధులతో పాటు సాధారణ నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవటం సరికాదని ఆయన అన్నారు. సర్పంచులకు అధికారాలు లేకుండా చేయడమే మీరు చెబుతున్న అధికార వికేంద్రీకరణా అని ప్రశ్నించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

........................

## ఆ నలుగురికి.. సెక్యూరిటీ!

అమరావతి,తొలివెలుగు:ఏపీలో రాజకీయం తారస్థాయికి చేరుకుంది. అధికార ప్రతిపక్ష నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకుంటున్నారు.ఇటీవల మీడియా ముఖంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కంటతడి పెట్టారు. తన హౌభార్య గురించి కూడా అసెంబ్లీలో అసభ్యంగా మాట్లాడుతున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.దీంతోటిడిపి కార్యకర్తలు,చంద్రబాబు అభిమానులు వైసీపీ మంత్రి కొడాలి నాని, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ,అంబటి రాంబాబు,ద్వారంపూడి చంద్రశేఖర్ లపై సోషల్ మీడియా వేదికగా బెదిరింపులకు దిగారు. దీంతో ప్రభుత్వం వారికి భద్రతను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మంత్రి కొడాలి నానికి ప్రస్తుతం ఉన్న 2-2 గన్‌మెన్లతో పాటు అదనంగా 1-4 గన్ మెన్లతో భద్రత ఇచ్చింది. అలాగే కాన్వాయ్‌లో కూడా అదనంగా మరో భద్రతా వాహనాన్ని కల్పించింది. దీనితో మొత్తం కొడాలినానికి 7-7 భద్రత ఉండనుంది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

........................

## ప్రగతి భవన్ ముట్టడిస్తాం

హైదరాబాద్,తొలివెలుగు:సీఐటీయూ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు ఆశావర్కర్లు ధర్నాకు దిగారు.పనిభారంతగ్గించి కనీసవేతనం పెంచాలనిడిమాండ్ చేశారు. లేదంటే అసెంబ్లీ, ప్రగతి భవన్‌ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కోవిడ్ సమయం నుంచి ఇప్పటి వరకు పనిభారం ఒత్తిడి వల్ల ఆశావర్కర్లు అనారోగ్యం పాలవుతున్నారని సీఐటీయూ నాయకులు తెలిపారు.కేవలం 7వేల రూపాయలతో కాలంవెళ్లదీయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్నట్టు తెలంగాణలో కూడా రూ. 10వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

........................

## జగన్ రెడ్డి..తుగ్లక్ 3.0

గుంటూరు,తొలివెలుగు: ఇళ్లపట్టాలు ఇస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఆర్కే..ఇప్పుడు ఆయనే దగ్గరుండి పేదల ఇళ్లు కూలుస్తున్నారని విమర్శించారు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్. మంగళగిరి నియోజకవర్గాల్లో పర్యటించిన ఆయన.. ప్రజల్ని కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.జగన్ పాలనలో నిత్యావసరాలు,విద్యుత్ ఛార్జీలు,ఇంటి పన్ను విపరీతంగా పెరిగాయన్నారు. రకరకాల కారణాలు చూపి పెన్షన్, రేషన్ కార్డు ఇతర సంక్షేమ పథకాలను పేదలకు అందకుండా చేస్తున్నారని ఆరోపించారు.జగన్ రెడ్డి ఒక తుగ్లక్ 3.0అని..మాట మార్చడం..మడమ తిప్పడం ఆయనకి అలవాటేనన్నారు లోకేష్.ఏ ఒక్క సబ్జెక్ట్ పైన కూడా జగన్‌కు అవగాహన లేదని.. ఉంటే ఇలాంటి పనులు చేయరంటూ సెటైర్లు వేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

........................

## కార్డెన్ అండ్ సెర్చ్.. ఎందుకు?

మేడ్చల్,తొలివెలుగు: మేడ్చల్ జిల్లా మేడిపల్లి పిఎస్ పరిధి నారపల్లిలోని సురేంద్ర రెడ్డినగర్‌లో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.మల్కాజిగిరి ఎసిపి శ్యామ్ ప్రసాద్ రావు, మేడిపల్లి ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సెర్చ్‌లో రాచకొండ క్రైమ్ డీసీపీ యాదగిరి పాల్గొని తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఒక ఏసీపీ,ఎనిమిది మంది ఇన్స్పెక్టర్స్ లతో పాటు వివిధ విభాగాలకు చెందిన 205 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారన్నారు. 12మంది అనుమానితులను, ఒక నాన్ బెయిలబుల్ హౌవారెంట్ వ్యక్తిని,ఒక రౌడీ షీటర్ ప్రవర్తనని,ఇద్దరు నిషేధిత గుట్కా అమ్మే వ్యక్తులను, ఎలాంటి పత్రాలు చూపించని 27బైక్స్‌ని, మూడు ఆటోలను,ఒక గ్యాస్ సిలెండర్ ని గుర్తించారు పోలీసులు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

........................

## లక్షన్నర ఫోన్.. సింపుల్‌గా..!

కర్నూలు,తొలివెలుగు:కర్నూలు జిల్లా నంద్యాల శ్రీనివాస సెంటర్‌లో చోరీ జరిగింది.సామ్ సంగ్ షోరూంలో ఓ ఉన్న సెల్ ఫోన్‌ను గుర్తు తెలియని దొంగిలించాడు.మాస్క్ వేసుకొని వచ్చిన ఆ వ్యక్తి రూ. 1.5 లక్షల విలువ చేసే సెల్ ఫోన్ తీసుకెళ్లాడు.అందుకు సంబంధించిన దృశ్యాలు అన్నీకూడా సీసీటీవీలో రికార్డు అయ్యాయి. విషయం తెలుసుకున్న స్టోర్ మేనేజర్ టుటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

........................

## తగ్గినట్టే తగ్గి.. మళ్లీ ..!

ఢిల్లీ,తొలివెలుగు:దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరిగాయి. మంగళవారం7వేలకు దగ్గరలో నమోదైన కేసులు..బుధవారం 9వేలు దాటాయి.కొత్తగా9,283మంది వైరస్ బారినపడ్డాయి.దీంతో ఇప్పటి దాకా నమోదైన మొత్తం కేసుల సంఖ్య 3,45,35,763కు చేరింది. గత 24 గంటల్లో 437మంది మహమ్మారికి బలయ్యారు. ఇప్పటి వరకు మొత్తం 4,66,584 మంది వైరస్ బారినపడి చనిపోయారు. అయితే రికవరీ రేటు బాగానే ఉండడం కాస్త ఊరటనిస్తోంది.తాజాగా 10,949 మంది కరోనాను జయించారు. యాక్టివ్ కేసుల సంఖ్య 1,11,481గా ఉంది. దీంతో ఓవరాల్ రికవరీల సంఖ్య 3,39,57,698కు చేరింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# కమలం.. గులాబీ.. ఒక కొమ్మపూలే!







**బీజేపీ, టీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ !**
**వానాకాలం పంటనొదిలి.. ఢిల్లీకెందుకు?**
**యాసంగికి తొందరేముంది కేసీఆర్!**
**అన్నదాతకు అండగా కాంగ్రెస్**
**రేవంత్ బహిరంగ లేఖ**

హైదరాబాద్, తొలివెలుగు:

ఓవైపు వానాకాలం పంట ఎప్పుడు కొంటారో అని రైతన్నలు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు.కానీ..కేసీఆర్ ఏమో యాసంగి సంగతి తేల్చాలంటూ ఢిల్లీలో కూర్చున్నారు. రైతులను గాలికొదిలేసి మంత్రుల బృందంతో మకాం వేశారు.ఈ నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు బహిరంగలేఖ రాశారు. కల్లాల్లో రైతు కన్నీరు పెడుతుంటే ఢిల్లీలో కేసీఆర్ సేదతీరుతున్నారని అన్నారు. ఢిల్లీపర్యటన రెండు పార్టీల మ్యాచ్ ఫిక్సింగ్ డ్రామా అని ఆరోపించారు. ఈ తీర్థయాత్రలతో అయ్యేది లేదు పొయ్యేదీ లేదన్న ఆయన.. వానాకాలం పంట కొనకుండా యాసంగి పంటపై పంచాయితీ ఏంటని ప్రశ్నించారు.రెండు పార్టీల రాజకీయ చదరంగంలో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఇక రైళ్లలో.. ఫుడ్ ఓకే..



ఢిల్లీ,తొలివెలుగు:ఇండియాలో కరోనా కేసులు తగ్గుతున్నాయి.ఈ నేపథ్యంలోనే ఒక్కొక్కటిగాఆంక్షలనుఎత్తివేస్తూ ప్రభుత్వాలు వస్తున్నాయి. కాగా ఇప్పుడు రైలు ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని అన్నిరైళ్లలో కూడా ఆహార సేవలను పునరుద్ధరించింది.కరోనా కష్ట కాలం తరువాత రైల్వే సేవలు దాదాపుగా పునఃప్రారంభమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఐఆర్సీటీసీ ప్రకటించింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కేజీఎఫ్ బాబు.. ఎమ్మెల్సీగా..!

బెంగళూరు,తొలివెలుగు:

వందల కోట్ల అధిపతి..ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యారు. ఆయన ఎవరో కాదు.వ్యాపారవేత్త యూసుఫ్ షరీఫ్.అందరూ ముద్దుగా కేజీఎఫ్ బాబు అని పిలుచుకుంటారు. కర్నాటకలో 25 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనుండగా.. పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి.అయితే కోట్లకు అధిపతి అయిన కేజీఎఫ్ బాబు కాంగ్రెస్ అభ్యర్థిగా బెంగళూరుసిటీ నుంచి బరిలో ఉన్నారు. ఈయన బెంగళూరు రాజకీయ నాయకుల్లోనే అత్యంత ధనవంతుల్లో ఒకరు. తనకు రూ. 1,643 కోట్ల ఆస్తి ఉన్నట్లు అఫి డవిట్‌లో పేర్కొన్నారు కేజీఎఫ్ బాబు.డిసెంబర్ 10న కర్నాటకలో స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలుజరగనున్నాయి. 14న ఫలితాలు ప్రకటించనున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వాక్సిన్ వేసుకో.. డిస్కౌంట్ తీసుకో!

### మందుబాబులకు బంపరాఫర్

భోపాల్, తొలివెలుగు:

దేశంలోకరోనా కేసులుక్రమేణ తగ్గుతూ వస్తున్నాయి. మరోవైపు కరోనా మహమ్మారిని నివారించేందుకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్నికూడా వేగవంతం చేస్తున్నాయి ప్రభుత్వాలు.దేశవ్యాప్తంగా ఇప్పటికే వంద కోట్ల జనాభాకు పైగా వ్యాక్సిన్ ప్రక్రియ ముగిసింది. కాగా ఇప్పుడు వాక్సిన్ తీసుకోని వారిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెడుతున్నాయి.ఈ నేపథ్యంలోనే మధ్యప్రదేశ్ మందసూర్ జిల్లా అధికారులు వినూత్న ప్రయత్నం చేశారు.రెండు డోసులు తీసుకున్న వారికి మద్యం సీసాల పై పది శాతం డిస్కౌంట్ ఇస్తామని ఆఫర్ ప్రకటించారు. దీనితో మొదటి డోస్ తీసుకుని రెండో తీసుకోని వారంతా కూడా వేయించుకున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## గాడ్సే వారసులు: కేటీఆర్

హైదరాబాద్,తొలివెలుగు: గాడ్సే అభిమానులను గాంధీ మార్గంలో నడవమని కోరటం అత్యాశే అవుతుందని ఎద్దేవ చేశారు మంత్రి కేటీఆర్.జీహెచ్ఎంసీ మేయర్ కార్యాలయంపై దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు.అటు..మేయర్ కార్యాలయంపై దాడి కేసులో 32 మంది బీజేపీ కార్పొరేటర్లపై పోలీసులు కేసు నమోదు చేశారు.సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు సైఫాబాద్ సీఐ సైదిరెడ్డి.బీజేపీ కార్పొరేటర్లు,కార్యకర్తలు జీహెచ్ఎంసీ కార్యాలయం మీద పడి రచ్చ చేశారని.. అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు చెప్పారు.బీజేపీ కార్పొరేటర్లు మేయర్,కమిషనర్ కార్యాలయాల్లోకి చొరబడ్డారు. జీహెచ్ఎంసీ బోర్డుపై నల్ల రంగు చల్లి అద్దాలు పగులగొట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు అధికారులు.ఇక ఇదే ముచ్చట మీద మంత్రి కేటీఆర్ స్పందించారు.ఇలాంటి చర్యలు సరికావన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ సీపీని కోరారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మళ్లీ సిరిసిల్ల.. మరో అరాచకం

సిరిసిల్ల,తొలివెలుగు:



రాజన్నసిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం ఎంపీడీఓ కార్యాలయానికి తాళం వేసి పెట్రోల్ డబ్బాతో నిరసనకు దిగింది ఓ బాధిత కుటుంబం.తంగళ్లపల్లి మండలం పద్మానగర్ కు చెందిన సంతోష్ కుటుంబం..గ్రామంలోని టీఆర్ఎస్ నేతల దగ్గర స్థలాన్ని కొనుగోలు చేసింది.అయితే ఆ స్థలంలో ఇంటిని నిర్మిస్తుండగా అదే టీఆర్ఎస్ నేతలు పర్మిషన్ లేదంటూ అధికారులకు ఫిర్యాదు చేసి జేసీబీతో కూల్చివేశారు.తర్వాత బాధితులకు నివాస స్థలం ఇస్తామని ఒప్పందంకుదుర్చుకున్నారు. అది జరిగి సంవత్సరమైనా ఇంతవరకు న్యాయం జరగలేదు.నివాస స్థలాన్నిఇవ్వకుండా చుట్టూ తిప్పించుకుంటున్నారని సంతోష్ కుటుంబం వాపోతోంది. తమకు న్యాయం చేయాలని ఎంపీడీవో కార్యాలయాననికి తాళం వేసి.. పెట్రోల్ డబ్బాతో ఆందోళనకు దిగింది బాధిత కుటుంబం. అధికారులను సైతం లోపలికి వెళ్లనివ్వకుండా ప్లకార్డులతో నిరసన తెలిపారు.తమకు న్యాయం చేయకపోతే పెట్రోల్ పోసుకొని ఎంపీడీఓ కార్యాలయంలో ఆత్మహత్య చేసుకుంటామని

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వడ్ల ముచ్చట సరే..!

# దళితబంధు యాడికిబాయె సారూ!

**నవంబర్4 తర్వాత ఆపెటోడే లేడన్నడు!**
**దళితబంధుపై కోతలే కోతలు**
**హుజూరాబాద్ ఔట్.. దళితబంధూ ఔట్**
**కేంద్రంపై యుద్ధాల సంగతి ఓకే!**
**మరి "బంధు" కోసం యుద్ధమేది?**




హైదరాబాద్,తొలివెలుగు:

హుజూరాబాద్ అసెంబ్లీ ఉపఎన్నిక ముందు నియోజకవర్గంతో పాటు..మరో నాలుగు మండలాల్లో ప్రతీ దళిత కుటుంబానికి దళిత బంధు డబ్బులు అందిస్తామని ప్రత్యేకంగా సీఎం కేసీఆరే చెప్పిండు.ఎన్నిక ఫలితాలు విడుదలై మూడు వారాలైనా ఇంత వరకు ఆ ప్రస్తావనే లేదు.అప్పట్లో ఈసీ ఆంక్షలను తిప్పి కొట్టిన కేసీఆర్, నవంబర్ 4 తర్వాత పథకాన్ని ఆపడం ఎవరితరం కాదని తనదైన శైలిలో మస్తుగ చెప్పిండు.ఇగపైలట్ ప్రాజెక్టులుగా ప్రకటించిన 4 మండలాల్లో తానే స్వయంగా పర్యటించి దళిత కుటుంబాలతో ముచ్చటిస్తానని కూడా చెప్పిండు. కానీ ఇంత వరకు అటువైపుగా అడుగులు పడట్లేదు.హుజూరాబాద్నియోజకవర్గంలో మొత్తం 22 వేల దళిత కుటుంబాలు ఉన్నాయి.అయితే అన్ని కుటుంబాలకు ఈ పథకాన్ని అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.లబ్ధిదారులనుగుర్తించి వారి ఖాతాల్లో రూ. 10 లక్షలు డిపాజిట్ చేస్తామనిచెప్పింది.కొందరిఅకౌంట్లలో జమ చేసింది కూడా.లబ్ధిదారులు ఈ ఆర్థిక సాయంతో నిలదొక్కుకునేటట్టు అవగాహన,అనుభవానికి తగ్గట్టు కమిటీలనుకూడా ఏర్పాటు చేసింది.కానీ..ఆశించిన స్థాయిలో ఆ యూనిట్లు ప్రారంభానికి నోచుకోలేదు.ఈలోపు వడ్ల ముచ్చట తెర మీదికి రావడంతో ఇగ ఆ ఊసే మరిచిన్రు.హుజూరాబాద్‌తో పాటు నాలుగు మండలాల్లో లబ్ధిదారులను ఎంపిక చేసి తలా రూ. 10 లక్షలు అందిస్తాం..వచ్చే ఏడాది మార్చికల్లా రూ. 20 వేల కోట్లను రెండో విడతకు కేటాయిస్తామని సీఎం చెప్పిండు. ప్రత్యేకంగా దళిత బంధు కోసం ఐఏఎస్ అధికారి రాహుల్ బొజ్జాను సీఎంవో ఈఫీస్‌లో నియమిస్తున్నట్టు ప్రకటించిండు.రానున్న ఏడేండ్లలో రూ. 1.80 లక్షల కోట్లను ఈ పథకంకోసం ఖర్చు చేయనున్నట్టు తెలిపిండు కేసీఆర్.కానీ ఇంత వరకుఏం కొలిక్కి రాకపోవడంతో ఇదంతా కేవలం హుజూరాబాద్ ఉప ఎన్నికల కోసం వేసిన స్టంట్‌గానే అనిపిస్తోంది. వచ్చే ఏడాది బడ్జెట్ ప్రవేశ పెట్టే సమయానికి వంద మందికి పథకం అందుతుందా?అనేచర్చ జరుగుతోంది. ఇగ యాసంగి సాగు ప్రణాళికపై వివరణ ఇస్తారా? లేదా? ఆ తర్వాత అయినా దళిత

**పూర్తి కథనం..** https://tolivelugu.com/